అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 08 అక్టోబర్ 2024 పేజీలు : 04

ఉద్రిక్తత మధ్య మద్యం టెండర్లు దాఖలు

మంత్రి, ఎంపి వర్గాల మధ్య పోటాపోటీ టెండర్లు మంత్రి, ఎంపిల ఇళ్లు, ఎక్సైజ్ స్టేషన్ వద్ద భారీ భద్రత.. 13 దుకాణాలకు 76 దరఖాస్తులు....

ఎక్సైజ్ స్టేషన్ వద్ద పోలీస్ భారీ బందోబస్తు, స్టేషన్ వద్ద వేచి ఉన్న దరఖాస్తుదారులు

పెనుకొండ, అక్టోబర్ 07 ప్రభాతవార్త:
పట్టణంలో మద్యం టెండర్లు ఉద్రిక్తత మధ్య పోటాపోటీగా దాఖలు అయ్యాయి. ఇంకా దరఖాస్తులు గడువు రెండు రోజులు ఉండగా సోమవారం పెద్ద ఎత్తున దరఖాస్తుదారులు స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కు తరలివచ్చి టెండర్లు దాఖలు చేశారు. సోమవారం సాయంత్రానికి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని రొద్దం, సోమందేపల్లి, పెనుకొండ, గోరంట్ల మండలాల పరిధిలోని 13దుకాణాలకు గాను 76దరఖాస్తులు వచ్చాయి. స్థానిక శాసన సభ్యురాలు రాష్ట్ర మంత్రి వర్యులు సవిత, హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే. పార్థసారథి వర్గాల మధ్య పోటాపోటీగా దరఖాస్తులు వేశారు. ఇటీవల మంత్రి తన అనుచరులైన వ్యక్తులే మద్యం టెండర్లు పాల్గొనాలని సూచనలు ఇవ్వడంతో ఎంపి పార్థసారథి వర్గీల సైతం టెండర్లలో పోటాపోటీగా పాల్గొన్నారు. సోమవారం ఇరువర్గాల ఎక్సైజ్ స్టేషన్కు చేరుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మంత్రి అనుచరులు దరఖాస్తులు వేయకూడదని పార్థసారథి వర్గాలను అడ్డుకోవాలని ప్రయత్నించడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఇరువర్గాలు కేకలు కేరింతలు ఈలలు వేసుకుంటూ గందరగోళ పరిస్థితి నెలకొల్పారు. ఒకానొక పరిస్థితులు ఇరువర్గాలు చూసుకుంటూ ఘర్షణకు సయ్యంటూ సైగలు చేసుకున్నారు. పరిస్థితిని గమనించిన పోలీసులు హటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని ఇరువర్గాలను సంఘటన చెదరగొట్టారు. తదనంతరం ఎంపి పార్థసారథి, మంత్రి సవితల ఇళ్ళవద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదే విధంగా ఎక్సైజ్ స్టేషన్ వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు భారీ పోలీసు బందోబసునత నిర్వహించారు. సిఐ రాఘవన్ అక్కడే ఉండి శాంతిభద్రతలఉు నెలకొల్పారు. ఒక్కొక్కరిని ప్రవేశ పెడుతూ దరఖాస్తులు సజావుగా దాఖలు అయ్యేలా చూశారు. ఏదేమైనప్పటికి దరఖాస్తుల గడువు ఇంకా రెండు రోజులు ఉండడంతో ఇరువర్గాల మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటాయో చర్చినియాంశమైంది.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి: మంత్రి సవిత

ప్రజా దర్బార్‌లో పాల్గొన్న మంత్రి సవిత...

ప్రజా దర్బార్‌కు హాజరైన ఫిర్యాదుదారులు

పెనుకొండ, అక్టోబర్ 07 ప్రభాతవార్త:
ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జోలి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా దర్బార్‌లో ప్రజల నుండి వినతులు స్వీకరించి తదనంతరం ఆమె మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కారం చూపాలని సంబంధిత అధి కారులను ఆమె ఆదేశించారు. ఆర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలిం చారు. కుటుంబ కలహాలు, భూ, ఆస్తి వివాదాలు, ఇతర సమస్యలపై ఫిర్యా దుదారులకు విన్నవించుకున్నారు. మంత్రి ఓపికగా వారి సమస్యలు విన్నారు. ఇందులో ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో తమ భూములను వైసిపి నాయకులు దౌర్జన్యంతో ఆక్రమించారని పలువురు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నో ఏళ్ల నుండి తాము సాగులో ఉన్నప్పటికి ఆన్‌లైన్ లో నుంచి తొలగించి వైసిపి నాయకులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని మంత్రి ముందు వాపోయారు. తమ భూములు తమకు దక్కేలా చూడాలని విన్నవించారు. ఫించన్లు పొందేందుకు అర్హత ఉన్నప్పటికీ తమకు ఇవ్వడం లేదని కొందరు గతంలో వచ్చే ఫించన్లను తొలగించారని, మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు విన్న మంత్రి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పట్టణ సమీపంలో పిష్ పారం వద్ద పశుసంవర్ధక శాఖకు చెందిన స్థలంలో గతంలో అహుడా ఆధ్వర్యంలో ప్లాట్ల కేటాయించారని అప్పటిలో పలు అవకతవకలు జరిగాయని ఈ నేపథ్యంలో వాటిని రద్దుచేసి కొత్తగా ప్లాట్లు కేటాయించాలని, ఆదే విధంగా నగర పంచాయితీ పరిధిలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు రద్దు చేశారని, నగర పంచాయితీ పరిధిలో సైతం ఉపాధి హామీ పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు వినతి పత్రం సమర్పించారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంలో చర్చిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక నుంచి ప్రతి మండలం లోనూ గ్రీవెన్స్ నిర్వహిస్తామని ప్రజలు వారి మండలానికి వచ్చినప్పుడు సమస్యలు చెప్పుకోవచ్చన్నారు. ప్రజా దర్బార్‌లో 410 ఫిర్యాదులు వచ్చినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనందకుమార్, డిఎస్పీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ గోరంట్ల శ్రీనివాసులు, తహశీల్దార్ శ్రీధర్, టిడిపి జిల్లా అధ్యక్షులు కల్వకుంట అంజనప్ప, పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మీ ఇంటికి- మీ ఎమ్మెల్యే పేరుతో ప్రజల్లోకి ఎమ్మెల్యే దగ్గుపాటి

- కూటమి ప్రభుత్వంలో ఎవరూ చేయని విధంగా వినూత్న కార్యక్రమం

మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ఒక వినూత న్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఆయనే ప్రతి ఇంటి వద్దకి వెల్లే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే పేరుతో కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. నగరంలోని కమలానగర్‌లో ఉదయం 7 గంటల నుంచి పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులతోపాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులతో కలసి ఆయన పర్యటించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ ఆరా తీశారు. ప్రజలు కూడా తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని సమస్యకు అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. పారిశుద్ధ్యంపై ఎక్కువగా ఫజర్యాదులు రాగా దీనిపై ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ సిబ ంది ఏం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు డ్రైనేజీ, తాగునీటి వంటి సమస్యలు కూడా ఉన్నాయని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఇది నిరంతరం జరిగే కార్యక్రమం అని ఆయన తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించే విధంగా ఆదేశాలిస్తున్నట్లు వివరించారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని దగ్గుపాటి అన్నారు. నగరంలో డ్రైనేజీ సమస్యల ఎక్కువగా ఉందని, దీనికి ఏకైక పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మాత్రమేనన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డిపిఆర్‌లు కూడా సిద్ధం చేసినట్లు చెప్పారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫీరోజ్ అహ్మద్, బిసి సెల్ రాష్ట్ర నాయకుడు, దళవాయి వెంకటనారాయణ, టిడిపి నాయకులు దాడి మల్లికార్జున, దాడి చంద్ర, దాడిరమేష్, రమణ సికిందర్, మణేమ్మ, ముస్తాక్, సురేష్, బిజెపి నాయకులు లక్ష్మిదేవి, టిడిపి నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అక్రమ సంపాదన కోసం..
కొందరి అయ్యవార్ల అడ్డదారులు..!

- సైడ్ బిజినెస్‌గా రియల్ ఎస్టేట్, చిటీలు, వడ్డీ వ్యాపారం
- భార్య, బందువుల పేర్లతో ప్రైవేట్ స్కూల్స్, గ్యాస్ ఏజెన్సీలు కూడా
- తాజాగా ఐదుగురు టీచర్ల బాగోతాలు వెలుగులోకి రావడమే అందుకు నిదర్శనం
- మరొ ఇద్దరు తాడిపత్రిలో కూడా రూ.కోట్లాది రుపాయిలతో పరార్
- ఒకరిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు, షోకాజ్ నోటీసు కూడా జారీ
- అదే దారిలో మరి కొందరు అయ్యవార్లు కూడా
- అలాంటివన్నీ సిసిఏ రూల్స్‌కు విరుద్ధమని తెలిసినా కూడా మారని తీరు
- బాధితులు, పత్రికల ద్వారా తెలిసినా పట్టించుకోని విద్యాశాఖ ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త
క్రమశిక్షణకు మారుపేరు అయిన అయ్యవార్లలో కొందరు అక్రమ సంపాదన కోసం తమ వృత్తిని గాలికి వదిలేసి అడ్డదారులు తొక్కుతున్నారు. గుట్టుగా రియల్ ఎస్టేట్, చిటీలు, వడ్డీ వ్యాపారం, బిల్డర్స్‌గా, భార్య, బందువుల పేర్లతో ప్రైవేట్ స్కూల్, గా ్యస్ ఏజెన్సీలు నడుపుతుండటం, షేరు మార్కెట్లలో షేర్లు కూడా పెడుతుండటం గమనార్హం.

వివరాలు 3లో...

టిడిపికి షాక్... సొంతగూటికి చేరిన నలుగురు వైసిపి కౌన్సిలర్లు 3

మద్యం టెండర్లలో టిడిపి ఎమ్మెల్యేల చేతివాటం

- జేబులు నింపుకునేందుకు కొందరు టిడిపి నేతలు యత్నాలు
- షాపుకి ఇంత కమిషన్ ఇవ్వాల్సిందే.. అంటున్న ఓ ఎమ్మెల్యే
- నియోజకవర్గానికి నెలకు 15 లక్షల ఇవ్వాలంటున్న మరో ఎమ్మెల్యే
- మావాళ్లే టెండర్ వేస్తారు మీరు వెయ్యద్దంటూ పలు చోట్ల హెచ్చరికలు

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో
ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలువురు టిడిపి నేతలు మద్యం టెండర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు బలంగా ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని నియోకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలే మద్యం షాపుల్లో యజమానులను మీరు ఎవరు టెండర్లు వేయవద్దని ఫోన్ ద్వారా హుకుంజారీ చేసినట్లు తెలియవచ్చింది. మా వాళ్లే టెండర్లు వేసుకుంటారు మీరు వేయవద్దని, మా మాట క ఆదని వేస్తే షాపులు దక్కించుకున్న తర్వాత ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ నెల తొమ్మిది తేది మద్యం షాపుల కోసం టెండర్లు వేసుకునేందుకు ఆఖరు తేది. ఈ నేపథ్యంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో మద్యం షాపుల నిర్వహణకు సంబంధించి టెండర్లు వేసే విషయంలో ఎక్కడ చూసినా సందడి నెలకొంది. కొన్ని చోట్ల అధికార పార్టీలో ఎమ్మెల్యేను కాదని టెండర్లు వేసుకునేందుకు ప్రయత్నం చే స్తున్నారు. అనంతపురం జిల్లాలో ఒక ఎమ్మెల్యే మాత్రం నియోజకవర్గ మొత్తం యజమానులు నెలకు 15 లోల కప్పం కట్టాలని, ఈ ఒప్పందానికి ఓకే అయితే టెండర్లు ఎవరైనా వేసుకోవచ్చని మద్యం షాపుల యాజమానులకు కొందరికి జారీ చేసినట్లు తెలిసింది. మరో నియోజకవర్గ ఎమ్మెల్యే మాత్రం టెండర్లు ఎవరైనా వేసుకోవచ్చు ఎలాంటి అభ్యంతరం లేదు నాకు మాత్రం షాపుకు ఇంత మొత్తం యజమానులు కమిషన్ కింద ఇవ్వాల్సిందేనని చెబుతున్నట్లు తెలియవచ్చింది. జిల్లాలో రెండు మూడు నియోజకవర్గాల మాత్రం టెండర్లు ఎవరు వేయరాదని చెబుతూ సొంతంగా ఆయా ఎమ్మెల్యేలే టెండర్లు వేయించుకునేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఒక నియోజకవర్గంలో లిక్కర్ డాన్‌గా గుర్తింపు నాయకుడు రంగ ప్రవేశం చేసి మద్యం షాపుల యజమానులతో సిండికేట్ చేసేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ విషయంలో ఒక మాజీ ఎమ్మెల్యే వర్గీయులు అడ్డు తగులుతున్నట్లు తెలియవచ్చింది. ఈ పరిస్థితుల్లో టెండర్ల నామినేషన్ తగ్గిపోయి ప్రభుత్వ ఆదాయానికి గండిపడే అవకాశం కనిపిస్తోంది. అనంతపురం జిల్లాలో నూట అరవై మూడు మద్యం షాపులకుగాను దాదాపు 300 దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. శ్రీ సత్యసాయిజిల్లాలో 21 మద్యం షాపులకు గాను దాదాపు 200 దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. శ్రీ సత్యసాయిజిల్లాలో ఇప్పటి వరకు 60 షాపులకు సింగిల్ దరఖాస్తు కూడా పడలేదని తెలివి వచ్చింది. దీన్ని బట్టి ఆయా నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేల ఒత్తిడి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎక్సైజ్ స్టేషన్ వద్ద తమ అనుచరులను నిఘా వేసి ఎవరు వేయకుండా ఆయన బయాన పద్ధతుల అవలంభిస్తున్నట్లు తెలియవచ్చింది. లాటరీ పద్ధతిలో కూడా తమకు అనుకూలంగా షాపులు దక్కేలా నేతలు జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

హ్యాండ్ లూమ్స్ క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు

- కేంద్ర జౌళి శాఖ మంత్రి గిర్రాజ్ సింగ్‌కు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ వినతి

ధర్మవరం రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త
దశాబ్దాలుగా చేనేత రంగానికి ముఖ్యంగా పట్టు చీరల ఉత్పత్తికి ప్రసిద్ధి గాంచిన శ్రీ సత్యసాయి జిల్లాలోని తన స్వంత నియోజకవర్గం ధర్మవరంలో హ్యాండ్‌లూమ్ క్లస్టర్ ఏర్పాటకు సత్వర చర్యలు చేపట్టాలని కేంద్ర జౌళి, చేనేత శాఖ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్‌కు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఒక లేఖలో విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను తన లేఖతో జతపర్చానని, దానిని పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని ఆయన కేంద్ర మ ంత్రిని కోరారు. అత్యుత్తమ నాణ్యతతో కూడిన చేనేత, పట్టు చీరల తయారీ నిపుణులకు ధర్మవరం పుట్టినిల్లని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గానికి తాను శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించటం యాదృచ్ఛికమని ఆయన తెలిపారు. ఆధునిక యాంత్రిక యుగంలో పవర్‌లూమ్స్ విపరీతంగా పెరిగిపోతుండటంతో దర్మవరం సంప్రదాయ పట్టు చీరల తయారీ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని దీంతో ఈ రంగంపై ఆధారపడిన వారి ఆదాయం గణనీయంగా తగ్గిపోతూ వారు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా వ్యాప్తంగా దాదాపు 28,500 కుటుంబాలు,ప్రత్యేకంగా ధర్మవరం ప్రాంతంలో 12,800 కుటుంబాలు ఈ రంగంపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నాయని, చేనేతకార్మికుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుని వారి జీవితాలను చక్కదిద్దేందుకు ఈ రంగంలో తగిన పోటీ తత్వాన్ని ప్రోత్సహించేందుకు తాను ప్రతిపాదించిన చర్యలు ఉపయోగపడుతాయని మ ంత్రి లేఖలో పేర్కొన్నారు.


కేంద్ర మంత్రితో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్

అర్జీలకు వేగంగా పరిష్కారం చూపించాలి

అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 7 ప్రభాతవార్త
అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సివిల్ సప్లై డిఎం (ఇన్‌చార్జ్ డిఆర్ఒ) రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 422 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగితన పరష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి రోజు అర్జీల పరిష్కారానికి సమయం కేటాయించలన్నారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం తహశీల్దార్ వాణిశ్రీ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిపిఒ నాగరాజునాయుడు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబల్‌రెడ్డి, డిఎం హెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, సిపిఒ అశోక్‌కుమార్, ఎల్‌డిఎం నరసింగరావు, డ్వామా పిడి బాష, జిల్లా పరిశ్రమల అధికారి రాజశేఖర్‌రెడ్డి, డిటిసి వీర్రాజు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాష, సర్వే ఏడి రూప్లనాయక్, కలెక్టరేట్ ఎఒ అలెగ్జాండర్, డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య, హార్టికల్చర్ డిడి నరసింహరావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, వికలాంగుల సంక్షేమశాఖ ఏడి రసూల్, మార్కెటింగ్ ఎడి చౌదరి, డిటిడబ్ల్యుఒ రామాంజినేయులు, డిసిఒ అరుణకుమారి, వివిధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరతగతిన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి : జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

నగరంలోని డిఆర్‌డిఎ కార్యాలయంలో సోమవారం అనంతపురం అర్బన్, రూరల్ మండలాలకు సంబంధించి ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి 40 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంల ఆర్డీఒ వసంతబాబు, తహశీల్దార్లు మోహన్‌రావు, హరికుమార్, వివిధ శాఖల మండల అధికారులు, విఆర్ఒలు, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించాలి

పుట్టపర్తి (కలెక్టరేట్), అక్టోబర్ 07, ప్రభాతవార్త
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖలతోపాటు వివిధశాఖల అధికారులు పాల్గొని జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 171 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాల్డఉతూ, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో పలు సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయనసూచించారు. మండలాల ప్రత్యేక అధికారులు శుక్రవారం సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు, రైతుసేవా కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు తనిఖీలు చేసి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో మాతృశాఖకు సంబంధించిన అంశాలపై అధికారులు సమీక్షించుకోవాలన్నారు. వారి వారి శాఖలపై అధికారులు అవగాహన పెంచుకోవాలని, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ మంచి ఫలితాలు సాధించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని, అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సత్వరమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం దినసరి కూలీలకు పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాటని, ఎట్టి పరిస్థితుల్లో ప్రజా ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి విజయప్రసాద్, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, ల్యాండ్ సర్వే ఎడి విజయశాంతి బాయ్, ఎల్‌డిఎం రమణకుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ అధికారి శివరంగప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ మల్లికార్జునయ్య, డిఎంఅండ్‌హెచ్ఓ మంజువాణితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారుని సమస్యలు వింటున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

మండల పరిషత్ సూపరింటెండెంట్‌గా తిప్పయ్య బాధ్యతలు స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న తిప్పయ్య

కంబదూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త

కంబదూరు మండలం ప్రజా పరిషత్ నూతన సూపరింటెండెంట్‌గా తిప్పయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన జిల్లా పరిషత్ నుంచి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు సూపరిటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆంజినేయులును ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఈసందర్భంగా తిప్పయ్య మాట్లాడుతూ.. ప్రజా అవసరాలకు అందుబాటులో ఉంటూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది సహాయ సహకారాలతో సేవలందిస్తామని తెలిపారు.

గ్రామాలలో మహిళా సంఘాల బలోపేతానికి ప్రతిఒక్కరు కృషిచేయాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏసి

బ్రహ్మసముద్రం అక్టోబర్ 07 ప్రభాతవార్త,

మండంలోని స్త్రీశక్తి భవన్‌లో ఏపియం నీలామణి అధ్యక్షతన మండల వ్యాప్తంగావున్నఅనిమేటర్‌లతో సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏరియాకోఆర్డినేటర్ నారాయణస్వామి హాజరై సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో మహిళా సంఘాల బలోపేతానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు.గ్రామాలలో స్వచ్ఛత హి సేవాకార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములుకావాలని మహిళా సంఘాలలో రికవరీలు చేయించి సక్రమంగా సంఘాలు జరిగేలా చూడాలని అన్నారు.

30 అంగన్‌వాడీలకు బాత్‌రూంల పనులు ప్రారంభించండి

బ్రహ్మసముద్రం అక్టోబర్ 07 ప్రభాతవార్త,

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డబ్లూజేయి

మండంలోని ఎంపిడీఓ కార్యాలయంలో ఆర్‌డబ్లూయస్‌జేయి సుబ్బరాయుడు,హౌసింగ్ఏయి రామ్మోహన్,అంగన్‌వాడి సూపర్‌వైజర్ కాసీంభి మండల వ్యాప్తంగావున్న ఇంజి నీరింగ్ అసిస్టేంట్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు మాట్లాడుతూ మండల వ్యాప్తంగావున్న సచివాలయాలలో తాగునీటివసతులు కల్పించాలని అన్నారు మండలవ్యాప్తంగా 30అంగన్‌వాడీలకు బాత్‌రూంలు మంజూరు అయినందు న స్థానిక నాయకులతో వాటిని కట్టించేవిధంగా చూడాలని అన్నారు.

కదిరి బస్టాండ్ నందు పాపను వదిలి వెళ్లిన ఆమె ఆచూకీ లభ్యం...

గుమ్మఘట్ట, అక్టోబర్ 07 ప్రభాతవార్త:

బిడ్డను అందిస్తున్న దృశ్యం..

మండలంలోని గలగల గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళకు పెళ్లై ఇద్దరు పిల్లలు ఉన్నారు. మొదటి భర్త చనిపోవడంతో ఇద్దరు పిల్లలను అత్తమామలు వారిని చదివిస్తామని చెప్పడంతో బెంగళూరులో పరిచమైన కర్ణాటక రాష్ట్రం దొడ్డబల్లాపూర్ దగ్గర గల జేతం గ్రామానికి చెందిన కుమార్ అనే వ్యక్తిని వివాహం చేసుకోగా పాప పుట్టింది. తరువాత భర్త వేధింపులు ఎక్కువ కావడంతో తట్టుకోలేక ఆదివారం రెండు మూడు బస్సులు ఎక్కి చివరకు కదిరికి చేరుకోవడం జరిగింది. ఇక్కడ పని చేసుకొని బ్రతకాలన్న వచ్చిన ఆమె మనస్సు మూర్చుకొని చనిపోవాలన్న ఉద్దేశంతో పాపను బస్టాండ్‌లో ఉన్న ఆమెకు అప్పగించి బయటకు వెళ్లిన ఆమె పాప మీద బెంగతో చనిపోయే ధైర్యం లేక ఆమె కదిరి చుట్టుపక్కల తిరుగుతూ ఉంటే రాబడిన సమాచారం మేరకు ఆమెను గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి తగిన కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఆమె బంధువులకు తగిన సమాచారం ఇవ్వడం జరిగింది.వారు వచ్చిన తర్వాత వారికి అప్పగించి, పాపను అనంతపురంలోని చైల్డ్ వెల్ఫేర్ కమిటి ముందు హాజరు పరచగా వారు పాపను తగిన సంరక్షణ కొరకు పుట్టపర్తిలోని శిశు విహార్‌కు పంపించారు.

తక్షణం రహదారి మరమ్మత్తులు కల్పించండి... ఏజెసి

డి.హీరేహాళ్, అక్టోబర్ 07 ప్రభాతవార్త:

కోతకు గురైన రహదారిని పరిశీలిస్తున్న అసిస్టెంట్ జాయింట్ కలెక్టర్ వినుత్న

మండలంలో గత గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంకు కోతకు గురైన రహదారిని అసిస్టెంట్ జాయింట్ కలెక్టర్ వినుత పరిశీలించారు. సోమవారం మండల పరిధిలోని బాదనహాల్ నుండి కాదులూరు మీదుగా దొడగట్టకు వెళ్లే వర్షంకు కోతకు గురైన ప్రధాన రహదారిని ఆమె పరిశీలించారు. ఈ నేపథ్యంలో చరవాణి దావరి పిఆర్ అధికారులతో చర్చించి రహదారి మరమ్మతులను వెంటనే చేపట్టాలని అందుకు అవసరమైన నివేదికల తయారు చేసి నిధులు మంజూరు చేయించి పనులు పూంర్తి చేయించాలని ఆ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ ఎద్దుల రఘు,తెదేపా క్లస్టర్ కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి, తెదేపా నాయకుడు దొడగట్ట రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ధనలక్ష్మిగా దర్శనమిచ్చిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవి

ధనలక్ష్మిగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవి

బెలుగుప్ప, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ధనలక్ష్మి అలంకరణతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఉదయం కుంకుమార్చన, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. హోమాలు సైతం నిర్వహించారు. ఈ దసరా నవరాత్రి ఉత్సవాల్లో ఐదవ రోజు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన వారికి తీర్థప్రసాదాలు ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి కార్మికులకు జీతాలు చెల్లించాలి

వారి కుటుంబాలు దసరా సంబరాలు జరుపుకునేలా చూడాలి...

కణేకల్లు, అక్టోబర్ 07 ప్రభాతవార్త:

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు..

శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం కార్మికులకు జీతభత్యాలు చెల్లించి వారి కుటుంబాల్లో దసరా సంబరాలు జరుపుకునేలా జిల్లా కలెక్టర్ స్పందించాలని ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలలో స్థానిక తహసీల్దార్ ఫణికుమార్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం మండల కార్యదర్శి జైచంద్రరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి కోరి నాగరాజులు మాట్లాడుతూ నీలకంఠాపురం శ్రీరామిరెడ్డి త్రాగునటి పథకం కార్మికులకు జీతాలు చెల్లించలేదని, గత నెల 5నుండి 18వరకు సమ్మె నిర్వహించారు. త్రాగునీటి కార్మికుల సంఘం విరిమించాలని పై అధికారులతో మాట్లాడి 15రోజుల్లోపు మీ జీతభత్యాలను ఇప్పిస్తామని జిల్లా కలెక్టర్ కార్మికులకు హామీ ఇచ్చి సమ్మె విరమింప చేశారన్నారు. కానీ ఇప్పటివరకు జీత బత్యాలు ఇవ్వలేదన్నారు. తసరా పండుగ పూట కూడా కార్మికుల పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత నెల 29తేదీ నుండి కార్మికుల సమ్మె విరమించారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి కార్మికులకు రావాల్సిన జీతభత్యాలను ఇప్పించి కార్మికుల కుటుంబాల్లో దసరా పంగు సంబరాలు జరుపుకునేలా కలెక్టర్ చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శర్మన్, జయపాల్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితులే హంతకులు

కొల్లారి హత్య కేసును ఛేదించిన పోలీసులు

రాయదుర్గం, అక్టోబర్ 07 ప్రభాతవార్త:

విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ రవిబాబు

పట్టణంలో గత నెల 29వ తేదీన జరిగిన కొల్లప్ప (కొల్లారి) హత్య కేసును పోలీసులు ఛేధించారు. సోమవారం సాయంకాలం పట్టణంలోని పోలీస్‌స్టేషన్లో విలేఖర్ల సమావేశంలో కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కొల్లారి హత్య కేసులో పట్టణానికి చెందిన పవన్‌కుమార్, మధుఅనే ఇద్దరు నింధితులను సోమవారం మధ్యాహ్నం అరెస్టుచేసినట్లు వివరించారు. వీరు ఇరువురు కొల్లరి స్నేహితులేనని తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నైట్ వాచ్‌మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్న కొల్లారి నింధితుల వద్ద ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకిని పట్టించుకోలేదని, వారి మధ్య ఉన్న ఇతర విభేదాలు కూడా ఈ హత్యకు కారణమని తెలిపారు. రాయితో కొట్టి హత్యచేసినట్లుగా ఆయన పేర్కొన్నారు. అనుమానాస్పదంగా మృతుడినని హత్య చేసిన కేసును నమోదు చేసి నింధితులను అనతి కాలంలోనే అరెస్టుచేసినందుకు జిల్లా ఎస్పీ పి.జగదీష్, కళ్యాణదుర్గం డిఎస్పీ పి.రవిబాబులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ జయనాయక్, ఎస్సై వలీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడిఓకు ఘన సన్మానం...

ఎంపిడిఓను సన్మానిస్తున్న తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి , ఎంపిడిఓను సన్మానిస్తున్న సర్పంచ్ రుద్రేశ్

డి.హీరేహాళ్, అక్టోబర్ 07 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దాస్‌ను మండల తెదేపా కన్వీనర్ హనుమంతరెడ్డి, సర్పంచ్ రుద్రేశ్ తదితరులు సన్మానించారు. సోమవారం వారు తమ అనుచరులతో కలిసి మండల కేంద్రంలోని మండల ర్పజా పరిషత్ కార్యాలయంలో శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ మండల కన్వీనర్ మాకాసి వెంకటేశులు, తెదేపా నాయకులు తిమ్మయ్య, హనుమయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి చెల్లు చీటీ

- తాగునీటి కొళాయిలకు కలుషిత నీరు సరఫరా

విడపనకల్లు, అక్టోబర్ 7 ప్రభాతవార్త

కొళాయిలకు సరఫరా అవుతున్న కలుషిత నీరు

మండలంలోని తాగునీటి స్వచ్ఛత ప్రశ్నార్థకంగా మారింది. మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కాలనీవాసులు గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజులుగా కొళాయిలకు దుర్వాసనతో కూడిన నీరు వస్తోంది. కొళాయి నుండి వచ్చే నీరు దుర్వాసన వస్తుండడంతో ఆ నీటిని ఉపయోగించుకోవడానికి వారు భయపడుతున్నారు. అయితే కొళాయిలకు కలుషిత నీరు సరఫరా అవుతుండడంతో మాకు తాగడానికి శుభ్రమైన నీరు అందకపోవడంతో చాలా ఇబ్బందికరంగా వుందని పిల్లలకు ఈ నీరు ఇవ్వడానికి కూడా భయంగా వుందని దీంతో ప్రైవేటు ఆర్ఓ ప్లాంట్ల నుండి నీరు కొనుగోలు చేసి తాగుతున్నామన్నారు. ప్రతిరోజు 20 లీటర్ల ప్లాస్టిక్ డబ్బాలో నీరు తెచ్చుకుంటున్నామని పలువురు కాలనీవాసులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వేతనం చెల్లించాలని మహిళ ఆందోళన

గుత్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఆందోళన చేస్తున్న దృశ్యం

గుత్తి హ్యాండ్స్ స్వచ్ఛంధ సంస్థలో పనిచేస్తున్న తులసిబాయి అనే మహిళ తనకు వేతనం చెల్లించాలని కోరుతూ సోమవారం రోడ్డుపై ఆందోళన చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా సంస్థలో పనిచేస్తున్నప్పటికి తనకు జీతం ఇవ్వకపోగా ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా పనిలో నుండి తొలగించారన్నారు. ఎన్నోమార్లు గుత్తి హ్యాండ్స్ స్వచ్ఛంధ సంస్థ కార్యాలయం వద్దకు వెళ్లి తనకు జీతం ఇవ్వాలని సంస్థ అధ్యక్షులు నారాయణస్వామిని అడుగగా ఈ రోజు ఇస్తాను రేపు ఇస్తాను అంటూ గత నాలుగు సంవత్సరాలుగా తిప్పుకున్నాడన్నారు. ఈ రోజు డబ్బులు ఇస్తానని చెప్పడంతో కార్యాలయలం వద్దకు వెళ్లగా నీకు ఒక్క రూపాయి ఇవ్వను నాకు అందరూ పెద్దపెద్ద రాజకీయనాయకులు తెలుసు నువ్వు నన్ను ఏమి చేసుకోలేవని తెలపడంతో ఆమె గుత్తి - తాడిపత్రి రహదారిపై బైటాయించి తనకు న్యాయం చేయాలంటూ ధర్నా చేపట్టింది.

తహశీల్దార్‌కు ఆర్థిక సాయం

హిందూపురం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

తహశీల్దార్ హసీనాసుల్తానాకు చెక్కు అందచేస్తున్న వేణుగోపాలరావు

గతంలో పరిగి మండల తహశీల్దార్‌గా పనిచేసిన భరత్‌కుమార్ ప్రాణాంతక వ్యాధితో బాధపడుతూ బెంగుళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దివ్య ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పరిగి వేణుగోపాల్‌రావు సోమవారం పరిగి తహశీల్దార్ హసీనాసుల్తానాకు 25 వేల రూపాయల చెక్కును తహశీల్దార్ భరత్‌కుమార్ చికిత్స కోసం అందచేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హసీనాసుల్తానా వేణుగోపాల్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

మీనాక్షిదేవిగా వాసవిమాత

హిందూపురం టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

వివిధ రూపాల్లో కొలువుదీరిన అమ్మవారు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వాసవిమాత ఆలయంలో అమ్మవారు దర్బారు మీనాక్షిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని లేపాక్షి రోడ్డులో వెలసిన శ్రీఅష్టలక్ష్మి ఆలయం, కన్యకాపరమేశ్వరి ఆలయంలో చందనం అలంకారంలో అమ్మవారు కొలువుతీరారు. హిందూపురం ముద్దిరెడ్డిపల్లిలో సంతానలక్ష్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. చౌడేశ్వరిదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారి ఆలయాలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు.

అన్నదాన సత్రానికి కుశలవ సంస్థ ఆర్థిక సహకారం

లేపాక్షి, అక్టోబర్ 7 ప్రభాతవార్త


భూమిపూజ చేసిన దృశ్యం

మండలంలోని కొండూరు గ్రామంలో వెలసిన బొమ్మన్న ఆలయ ప్రాంగణంలో అన్నదాన సత్రానికి కుశలవ సంస్థ ఆర్థిక సహకారం అందించినట్లు సర్పంచు సిద్ధు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచు సిద్ధుతో పాటు మాజీ సర్పంచు శివప్ప మాట్లాడుతూ కుశలవ సంస్థ బొమ్మన్న ఆలయం ప్రాంగణంలో అన్నదాన సత్రం నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించడం జరిగిందన్నారు. దీంతో సోమవారం అన్నదాన సత్రం నిర్మాణానికి భూమిపూజ చేశారు. అన్నదాన సత్రానికి సహకరించిన కుశలవ సంస్థ వారికి కొండూరు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, నాగ, ఈడిగ నంజుండప్ప, అశ్వత్థ, సిద్ధలింగప్ప, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో మహాలక్ష్మి అలంకారంలో దుర్గాదేవి

-కనీవిని ఎరుగుని రీతిలో అలంకరణ

-శభాష్ రామానందన్..పర్యాటకులు

లేపాక్షి, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మహాలక్ష్మి అలంకారంలో దుర్గాదేవి

ప్రత్యేక అలంకరణలో వీరభద్రస్వామి

విజయనగరరాజుల శిల్పకళా వైభవానికి నిదర్శంగా నిలిచిన లేపాక్షి దుర్గా, వీరభద్రస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు సోమవారం శ్రీదుర్గాదేవి అమ్మవారు శ్రీమహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా సప్తశదీపా రాయణము, రుద్రాభిషేకం, శ్రీచక్రఅర్చన, తదితన పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్రస్వాములకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని శ్రీమహాలక్ష్మి అలంకారంలో తీర్చిదిద్దారు. పెద్దఎత్తున భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఏడాది జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. లక్షలాది రూపాయలువ్యయంచేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జబర్దస్త్ ఆర్టిస్టులతో చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. ఈ నేపథ్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలను కన్నులపండుగా నిర్వహిస్తున్నారు. హాజరైన భక్తులకు ఆలయ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ నరసింహమూర్తి, దేవాదాయ సహాయకుడు మల్లికార్జున, పురావస్తుశాఖ సహాయకులు రాము, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా చోళసముద్రం చౌడేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ నేతృత్వంలో ఘనంగా జరిగాయి. ఉదయం అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీచౌడేశ్వరిదేవిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని రామానందన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామానందన్ మిత్రులు, సభ్యులు, పాల్గొన్నారు.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా వీరభద్రస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గాదేవి శ్రీలలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని, వీరభద్రస్వామిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ నరసింహమూర్తి, రామానందన్ మిత్రులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండండి

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి- మంత్రి సవిత

వైద్యాధికారుల సమైఖ్య సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

పెనుకొండ, అక్టోబర్ 07 ప్రభాతవార్త:

ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులను రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, చేనేత జౌళి శాఖ మాత్యులు ఎస్.సవిత అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో వైద్యశాఖ అధికారుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందించాలని, ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నెలలతరబడి తిరుగుతున్నాం.. ఇంటి స్థలాలు ఇవ్వండి

- గోరంట్ల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టిన అర్జీదారులు

గోరంట్ల, అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఇళ్ల స్థలాల అర్జీలను పరిష్కరించాలని వ్యవసాయకార్మిక సంఘం తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. గోరంట్ల మండలంలోని గోరంట్ల, మందలపల్లి, బూచేపల్లి, గంగంపల్లి, బూదిలి, గంగంపల్లితాండా తదితర గ్రామాల్లో ఇళ్లు లేని పేదలు దాదాపు 300 మంది గత ఆరు నెలల క్రితం ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీటికి పరిష్కారం చేయాలని కోరుతూ బాధితులతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ సంబంధిత అధికారులు ఇప్పటి వరకు దరఖాస్తుల విచారణ కాని పరిష్కారం గాని చేయలేదన్నారు. దరఖాస్తుదారులు దళిత, గిరిజ, వెనుకబడిన వర్గాలకు చెందినవారు. గ్రామీణ ప్రాంతాల్లో పొట్టకూటి కోసం మండల కేంద్రంలో బాడుగ ఇళ్లలో నివాసం వుంటూ రోజువారి కూలీలుగా, ఇంటి పనుల ద్వారా ఉపాధి పొందుతూ వచ్చిన అరకొర ఆదాయంతో పిల్లలను చదివించుకుంటూ కుటుంబాలను పోషిస్తున్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు ఇంటి బాడుగులు భారంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న లేఅవుట్‌లో పేదలను మరిచి నాయకులు వారి బంధువులకు దారాదత్తం చేశారన్నారు. దరఖాస్తుదారుల పట్ల వివక్షత మాని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు న్యాయం జరిగే వరకు వ్యవసాయ కార్మిక సంఘం అండగా వుంటుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు నర్సింపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ భవిష్యత్తులో పేదలను సమీకరించి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి గుడిసెలు వేసి పోరాడుతామని తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. స్పందించిన తహశీల్దార్ ఈ నెలాఖరుకు పూర్తి స్థాయి చట్టబద్ధంగా న్యాయం చేస్తామని తదుపరి నవంబర్ 1న ప్రతినిధులు వచ్చి కలవాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ కొండా వెంకటేశులు, మండల కో కన్వీనర్ రామాంజినేయులు, ఇళ్ల స్థలాల దరఖాస్తుదారులు గీతమ్మ, నందిని, రేఖ, కైరున్‌బీ, హుస్సేన్‌బీ, మంజుల, శంకరమ్మ, రూపావతి, సాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పదవి బాధ్యతలు చేపట్టిన మండల పరిషత్ అధికారి

బెలుగుప్ప, అక్టోబర్ 7 ప్రభాతవార్త


దుశ్శాలువాతో సత్కరిస్తున్న ఎంపిపి పెద్దన్న

బెలుగుప్ప మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పరిషత్ అధికారిగా లక్ష్మినారాయణ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను యాడికి మండలంలో పని చేస్తూ నేడు మండల పరిషత్ అధికారిగా బెలుగుప్ప మండలానికి రావడం జరిగింది. అందుకు మండలంలోని శానిటేషన్ సమస్య కానీ, ఉపాధి హామీ, మండలంలోని గృహ నిర్మాణ సమస్యలు, వివిధ కార్యక్రమాలను కలెక్టర్ ఆదేశాను సారం నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా మండల పరిషత్ అధికారిని ఎంపిపి పెద్దన్న పూలమాలలు వేసి, దుశ్శాలువాతో సత్కరించారు. ఈఓఆర్‌డి నాగేశ్వర శాస్త్రిని సైతం పూలమాలలు వేసి దుశ్శాలువాతో సత్కరించారు. మండలంలో పని చేస్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగుస్తులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలంలో పని చేస్తున్న అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయానికి తాళం.. సమస్యను పరిష్కరించిన అధికారులు

కంబదూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త

సచివాలయంకు తాళం వేసిన దృశ్యం

అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం

మండల పరిధిలోని రాళ్లనంతపురంగ్రామ సచివాలయానికి గత రెండు రోజుల నుంచి తాళం వేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సోమవారం సామాజిక మధ్యమంలో వార్త ప్రచురితమైంది. స్పందించిన మండల పరిషత్ అధికారులు ఫోన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏఎస్ఐ ప్రసాద్ తన సిబ్బందితో కలిసి రాళ్ల అనంతపురం గ్రామానికి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి సమస్యను పరిష్కరించి సచివాలయ తాళాలు తెరిపించారు. అధికారులు తెలిపిన వివరాల మేరకు రాజకీయ అంశంలో చిన్న సమస్య తలెత్తడంతోనే ఇలా జరిగిందని తెలియజేశారు.

మద్యం అమ్మకం దారులపై కేసుల నమోదు

అగళి, అక్టోబర్ 7 ప్రభాతవార్త

అగళి మండలంలో కర్ణాటక మద్యాన్ని అక్రమంగా అమ్ముతున్నవారిపై కేసులు నమోదు చేసినట్లు ఎఎస్ఐ శ్రీరాములు తెలిపారు. మధూడి గ్రామంలో రంగనాథ్ అనే వ్యక్తి కర్ణాటక మద్యం అమ్ముతుండగా ఏఎస్ఐ శ్రీర

03ATP07_03ATP07.qxd 07-10-2024 PM 11:08 Page 1

మరువకొమ్మ వద్ద బ్రిడ్జిని నిర్మించండి

- సర్కిల్ వద్ద ఉద్యాన వనాన్ని ఏర్పాటు చేయండి - శింగనమల గ్రామస్తుల డిమాండ్

శింగనమల, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మరువకొమ్మవద్ద ఆరు లైన్ల రోడ్డు వద్ద బ్రిడ్జి నిర్మించాలని, శింగనమల గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద గ్రామస్తులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రం నుంచి తాడి పత్రికి వెళ్లే 6 వరుసల రహదారుల నిర్మాణంలో భాగంగా శ్రీరంగ రాయల చెరువు మరువకొమ్మ వద్ద శింగనమలకు బ్రిడ్జి నిర్మిం చకుండా శివపురం వద్ద సర్కిల్ ఏర్పాటు చేయడంతో బస్సులు మరవకొమ్మవద్ద కాకుండా శివపురం వద్ద ఆగుతున్నాయి. దీని వలన శింగన మలకు వస్తున్న ప్రజ లు, పృద్దులు, మహిళలు, వికలాంగులు, చిన్న పిల్లలు చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. నియోజ కవర్గ ప్రధాన కేంద్రం కావడం వల్ల ఆరు మండలాల నుంచి శింగనమలకు పనుల నిమిత్తం నిరంతరం ప్రజలు వస్తు ఉంటారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూడాలని, అలాగే ఖాలీ స్థలంలో శ్రీరంగరాయల సర్కిల్ ఏర్పాటు చేసి అందులో ఉద్యాన వనాన్ని ఏర్పాటు చేయానలి వారు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు బ్రహ్మయ్య, ఎంఐ డిఓ నిర్మలా కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.చిన్నప్ప యాదవ్, ఓబిసి నాయకులు రామ్‌చరణ్ యా దవ్, నేసే మధు, గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న శింగనమల గ్రామస్తులు

టిడిపికి షాక్.. - సొంతగూటికి చేరిన నలుగురు వైసిపి కౌన్సిలర్లు

హిందూపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

38 మంది మున్సిపల్ కౌన్సిలర్లలో టిడిపి నుండి కేవలం 6 మంది మాత్రమే గెలిచినప్పటికి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి హిందూపురం మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని దక్కించుకోవాలనుకున్న తెలుగుదేశం పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఏపిలో అధికారం మారిన క్రమంలో హిందూపురంలో ఇటీవల ఎమ్మెల్యే బాలకృష్ణ సమక్షంలో వైసిపిలోకి చెందిన కౌన్సిలర్లు టిడిపిలో చేరిన విషయం తెలిసిందే. అయితే సోమవారం టిడిపిలో నుండి తిరిగి వైసిపిలోకి మల్లికార్జున, పరశురాం, మణి, రహమాత్‌బి చేరారు. హిందూపురం వైసిపి ఇన్‌చార్జ్ దీపిక భర్త వేణురెడ్డి సమక్షంలో బెంగుళూరులో ఈ నలుగురు మళ్లీ వైసిపి కండువా కప్పుకున్నారు. ఎన్నికల ముందు వైసిపికి చెందిన ఇద్దరు టిడిపిలో చేరగా ఎన్నికల తరువాత వైసిపి చైర్‌పర్సన్ సహా 9 మంది కౌన్సిలర్లు చేరారు. బిజెపి కౌన్సిలర్ కూటమిలో వుండగా ఎంఐఎంకు చెందిన కౌన్సిలర్ ఆ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. మొత్తంన 20 మంది మున్సిపల్ కౌన్సిలర్ల బలంతో తెలుగుదేశం పార్టీ ప్రతిషాత్మకమైన హిందూపురం మున్సిపల్‌చైర్మన్ పీఠాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని వ్యూహం పన్నింది. ఈ క్రమంలో టిడిపికి చెందిన సీనియర్ కౌన్సిలర్ డిఇ రమేష్‌ను చైర్మన్ స్థానానికి స్వయంగా బాలయ్య ఎంపిక చేశారు. ఎన్నికల కమీషన్ నుండి నోటిఫికేషన్ రాగానే చైర్మన్ ఎన్నిక ప్రక్రియ జరుగుతుందని ఆ పార్టీ ఎదురు చూస్తుండగా ఊహించని రీతిలో ఆనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఎన్నికల కమీషన్ నుండి చైర్మన్ ఎన్నిక నోటిఫికేషన్ రావడంలో తీవ్ర ఆల స్యం కావడం వల్లనే ఈ పరిణా మాలకు కారణమైందని రాజకీయ వర్గాలు పేర్కొం టున్నాయి. మరోవైపు వైసిపి నుండి కౌన్సిలర్ లక్ష్మీ మహేష్ చైర్మన్ రేస్‌లో వున్నట్లు ప్రచారం జరుగుతోంది. చైర్మన్ పదవి కోసం కౌన్సిలర్లు లక్షలాది రూపాయలు ముట్టచెప్పేందుకు ఇప్పటికే రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోసారి పార్టీలో చేరిన వైసిపి కౌన్సిలర్లు ఎన్ని రోజులు పార్టీలో వుంటారు. బేరసారాలు జరుపుకుని మళ్లీ టిడిపిలోకి జంప్ కావచ్చు అన్న అభిప్రాయం గట్టిగా వినిపిస్తోంది. అయితే అధికార పార్టీని ఎదుర్కొని చైర్మన్ స్థానాన్ని వైసిపి నిలబెట్టుకుంటుందా అన్నది ప్రశ్నార్థకమే.

.వేణురెడ్డి సమక్షంలో చేరిన కౌన్సిలర్లు

చిన్నంపల్లి పంచాయితీని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాం

గ్రామ సర్పంచ్ శివశంకర్.

అనంతపురం రూరల్, అక్టోబర్ 07 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయితీని అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుందని సర్పంచ్ శివశంకర్ తెలిపారు. సోమవారం పంచాయితీలోని అన్నే ఫెర్రర్ కాలనీ పరిటాల రవీంద్ర నగర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం చూట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు ఎస్సీ, డీఈ,టీఎన్‌డీ నిధుల నుంచి 38 విద్యుత్ స్థంబాలను మంజూరు చేయడంతో ఆ స్థంబాలను అన్నే ఫెర్రర్ కాలనీ,పరిటాల రవీంద్ర నగర్‌లో వేయించి వాటికీ విద్యుత్ తీగలను అధికారులతో కలసి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మేము అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాల కాలంలో గ్రామంలోని కాలనీలో డ్రైనేజీ కాలువలు,సిసి రోడ్లు,కల్వర్టుతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి పంచాయితీని ఎంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. పంచాయితీలోని సమస్యలను ఎప్పటికీ అప్పుడు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికీ తీసుకపోతూ ఎమ్మెల్యే ఆదేశాలతో ఒక్కొక్కటీగా పనులు చేస్తు ముందు సాగడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే సహాయ సహకరాలతో పంచాయితీని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ సౌకర్యాలు కల్పించిన అధికారు లకు కాలనీ ప్రజలు అందరు రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. అనంతరం పంచాయి తీ కార్మికులకు దసరా సందర్భ ంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ ఉద్యోగులు, నాయ కులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో విద్యుత్ పనులు చేయిస్తున్న సర్పంచ్ శివశంకర్.

టిడిపి నేత రాజారెడ్డి భౌతిక కాయానికి ప్రగాఢ సంతాపం తెలిపిన పరిటాల సునీత

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రాడు నియోజకవర్గం, అనంతపురం రూరల్ మండలం, ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు, తెలుగుదేశం పార్టీ నాయకుడు రాజారెడ్డి అప్పులు, ఆర్థిక సమస్యలతో గ్రామ సమీపంలోని తోటలో సోమవారం ఉరి వేసుకుని ఆత్మమత్య చేసుకోవడంతో.. విషయం తెలుసుకున్న రాష్ట్రా డు ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మా ర్చురీలో ఉన్న రాజారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చే శారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

టిడిపి నేత భౌతిక కాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

సమగ్ర శిక్ష ఉద్యోగుల వేతనాలకు బడ్జెట్ విడుదల

వార్త ప్రభావం - నేడో, రేపో ఉద్యోగుల ఖాతాల్లో జమా

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులకు గత రెండు నెలలుగా వేతనాలు, కెజిబివి పాఠశాలకు డైట్ చార్జీలు రాకపోవడంతో ఉ ద్యోగులు పడుతున్న ఇబ్బందులపై ఈ నెల 1వ తేది వార్త దినపత్రికలో రెండు నెలలుగా వేత నాలు కోసం ఎదురుచూపులు..! అనే వీర్షికతో కథనం ప్రచురితం అయింది. ఇందుకు సమగ్ర శిక్ష ఎస్పీడి స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంబంధించిన ఆగస్టు, సెప్టెంబర్ రెండు నెలల వేతనాలు, కెజిబివి పాఠశాలలకు రెండు నెలల డైట్ చార్జీలకు సంబంధించిన బడ్జెట్‌ను అన్ని జిల్లాలకు మంజూరు చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు, కెజిబివి పాఠశాలలకు డైట్ చార్జీలు మంగళవారం లేదా బుధవారం లోపు వారివారి ఖాతాల్లో జమ అయ్యేలా తీసుకుంటున్నామని ఏపిసి నాగరాజు తెలిపారు. దీంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ, తాము రెండు నెలలుగా వేతనాలు రాకపోవడంతో పడుతున్న ఇబ్బందులపైన వార్త దినపత్రికలో కథనం రాసి, జీతాలు మంజూరు అయ్యేలాకృషి చేసిన వార్త దినపత్రిక యాజమాన్యంకు సర్వశిక్ష ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ అన్నపూర్ణాదేవిగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

పామిడి, అక్టోబర్ 7 ప్రభాతవార్త

వాసవి కన్యకపరమేశ్వరి అమ్మవారి దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం కన్యకపరమేశ్వరి అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అభిషేక పూజలు చేపట్టిన మహిళలు కుంకుమ అర్చన చేశారు. లలిత సహస్ర నామ పారాయణం పఠనం చేస్తూ భక్తి గీతాలు ఆలపించార. శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని నిత్యానందకర, వరబయాకరి సౌందర్య రత్నాకరీ అంటూ అమ్మను ప్రార్థిస్తే అన్నానికి లోటు ఉండదని హిందూ ధర్మ ఆచరణ భక్తుల నమ్మకం, దైవ భక్తి గీతాలను ఆలపించిన వారికి ఆర్యవైశ్య సంఘం కార్యని ర్వహకులు అమ్మవారిని దర్శించుకున్న భక్తులు అమ్మవారి కృపకు పాత్రు ల య్యారు. ఇదిలాండగా శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ ప్రసన్న పా ర్వతీ అమ్మవారు శ్రీ మధురమీనాక్షి అలంకరణలో, మండల పరిధిలోని గజరాంపల్లిలో వెలసిన సుంకులమ్మ మహాచండీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

శ్రీ అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తున్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

ఎంపిడిఓ తేజోష్ణను సన్మానించిన టిడిపి నాయకులు

- ప్రజా సంక్షేమానికి పాటుపడుతాం - ఎంపిడిఓ తేజోష్ణ

పామిడి, అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన తేజోష్ణను సోమవారం కలిసిన టిడిపి నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ప్రజల సమస్యలను పరి ష్కరిస్తూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగు ణంగా మండలాన్ని అభివృద్ధి చేయాలని టిడిపి నాయకులు ఎంపిడిఓ తేజో ష్ణను కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి పాటు పడుతామని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. మండలంలోని ఇప్పటి వరకూ చేపట్టిన చేపట్టబోయే అభివృద్ధి పనులపై సమీక్షించి ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలియ జేశా రు. ఎంపిడిఓ తేజోష్ణను కలిసిన వారిలో టిడిపి నాయకులు, కత్రిమల ప్ర భాకర్ చౌదరి, పాళ్యం నారాయణస్వామి, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవకుమార్, లక్ష్మన్న, భాస్కర్ నాయుడు, నక్కలహరి తదితరులు ఉన్నారు.

ఎంపిడిఓ తేజోష్ణను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

బిక్కి కృష్ణకు సాహిత్య సేవా యశోభూషణ బిరుదు ప్రదానం

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాకు చెందిన సుప్రసిద్ధి కవి, విమర్శకులు, సీని యర్ జర్నలిస్టు కళారత్న డా.బిక్కికృష్ణకు హైదరాబాద్‌కు చెందిన విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ సాహిత్య సేవా యశోభూషణ బిరుదునిచ్చి 50వేలు నగదు పురస్కారంతో ఘనంగా సన్మా నించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టిడి జనార్దన్‌చే తులు మీదుగా బిక్కి కృష్ణకు బిరుదు ప్రధాన షీల్డ్ అందుకున్నారు. డా.పి. విజయలక్ష్మి పండిట్ విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ ద్వారా ఈ బిరుదును, నగదు పుర స్కారాన్ని ప్రకటించారు. ఈ సభలో ఇన్‌కం టాక్స్ విశ్రాత ఛీఫ్ కమిషనర్ యం.నరసింహప్ప ప్రముఖ వాగ్గేయకారులు గోరేటి వెంకన్న ఇన్‌కం టాక్స్ కమిషనర్ జీవన్‌లాల్, సీనియర్ జర్నలిస్ట్, నవలాకారులు భగీరథ, ప్రముఖ కవులు, డాక్టర్ జెల్లి విద్యాధర్, భీరం సుందరరావు తదిత రులు పాల్గొ న్నారు. బిక్కికృష్ణ అనంతపురం జిల్లా వీడ్డీ పాళ్యం గ్రామంలో బిక్కి హనుమంతప్ప, బిక్కి భీమక్క దంపతులకు పదకొండో సంతానంగా జన్మించారు. 22 ఏళ్లకే చరమగీతం కావ్యంతో సంచలనం సృష్టించారు. ఆయన రాసిన వానవెలిశాక, మార్మేకనది, కేవలం నది ఒడ్డున లాంటి కావ్యాలు కరువ సీమ గొప్పత నాన్ని కీర్తించాయి. నవ్యాంధ్ర రచయితల సంఘం, భారతీయ సాహిత్యా ఫౌండేషన్ అధ్యక్షులుగా బిక్కి కృష్ణ వేలాది సాహితీ కార్యక్రమాలు నిర్వహించి రెండు తెలుగు రాష్ట్రాల్లో అనితర సాధ్య మైన సాహితీ సేవ చేసినందుకు ఈ బిరుదు అందుకోవడం పట్ల పలువురు కవులు, రచయితలు తమ హర్షం వ్యక్తం చేశారు.

బిక్కి కృష్ణకు సాహిత్య సేవా యశోభూషణ బిరుదును ప్రధానం చేస్తున్న దృశ్యం

ఛండేశ్వరి అలంకరణలో అమ్మవారు

.శింగనమల, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని నగరేశ్వ ర దేవాలయంలో దేవి నవరా త్రుల సందర్భ ంగా సోమవారం అమ్మవారు చండేశ్వరి అలంకర ణలో ప్రత్యేకంగా భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్ర మంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

సంతాన లక్ష్మిగా దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరిదేవి

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

అనంతపురం నగరం గుత్తి రోడ్డు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా 5వ రోజు సంతాన లక్ష్మి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తాదులు అధిక సంఖ్యలో హాజరై అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తాదులకు తీర్థప్రసా దాలను అందించారు.

సంతాన లక్ష్మిగా దర్శన మిస్తున్న అమ్మవారు

ఎన్ఎంఎంస్ కొరకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష (ఎన్ఎంఎంస్) కొరకు దరఖాస్తు చేసుకోవడానికి ఆన్‌లైన్ అప్లికేషన్‌ను ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడమైంది. ఈ పరీక్షకు నమోదు చేసుకొనుటకు ఈనెల 15న చివరి తేదిగా పొడిగించినట్లు ప్రభుత్వ పరీక్షల కార్యాలయ సంచాలకులు డి.దేవానందరెడ్డి ఒక ప్రటకనలో తెలిపారు. ప్రింటెడ్ నామినల్ రోల్, ఒరిజినల్ ఎస్‌బిఐ కలెక్ట్ రషీదును సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించడానికి ఈ నెల 17 చివరి తేది అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంటలని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ, కుటుంబ సంవత్సరాదాయం 3,50,000 లోపు ఉన్న విద్యార్థులు అందరూ ఈ పరీక్ష రాయడానికి అర్హులన్నారు. ఇతర వివరాలకు సంబంధిత జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయంలోగాని తెలుసుకోవలసిందిగా అందులో పేర్కొన్నారు.

వర్షానికి నేలకొరిగిన మునగచెట్లు

శింగనమల, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగల గుడ్డం గ్రామంలో ఆదివారం సాయంత్రం కురిసిన గాలివానకు కౌలురైతు మగ్బుల్ బాషా ఆరు ఎకరాల్లో సాగు చేసిన మునగచెట్లు నేలకు ఒరిగాయి. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ..తాను ఆరు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని మునగచెట్లు సాగు చేశానని, అయితే కాపుకు రాకనే ఉ ధృతంగా వచ్చిన గాలి వానకు మునగచెట్లు మొత్తం నేలకొరిగినట్లు 3 లక్ష ల వరకు పెట్టుబడి నష్టం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఉద్యాన శాఖ అ ధికారులు తన తోటను సందర్శించి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

వర్షానికి నేలకొరిగిన మునగచెట్లు దృశ్యం

14న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ లెక్కింపు

ఆత్మకూరు అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంపనూరులో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ లెక్కింపు ఈ నెల 14వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపబడునని తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొ నువారు సాంప్రదాయ దుస్తులు (పంచ,కండువా) ధరించి పాల్గన వలసినదిగా కోరారు.

వరద బాధితులకు విద్యార్థుల విరాళం..

శింగనమల, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోదన పల్లి విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం విజయవాడ వరద బాధితుల సహా యార్థం విరాళాలు సేకరించి ముఖ్య మంత్రి సహాయ నిధఖకి రూ.10 వేలను డిడి తీసి జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. వినోద్‌కుమార్‌కు పాఠశాల ఉపాధ్యాయులు ఆర్. వివేకానంద అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

జిల్లా కలెక్టర్‌కు చెక్కును అందజేస్తున్న ఉపాధ్యాయుడు వివేకానంద

శ్రీశ్రీశ్రీ ప్రసన్న అంజినేయస్వామి విగ్రహా ప్రతిష్ట

అనంతపురం రూరల్, అక్టోబర్07ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ బిఎన్ఆర్ కాలనీ హనుమాన్ సర్కిల్ సమీపంలో నూతనంగా అంజినేయస్వామి దేవాలయం నిర్మా ణం చేపట్టారు. ఈ దేవాలయంలో ఈ నెల14 సోమవారం స్వామివారి విగ్రహాప్రతి ష్టచేపట్టి అదేరోజు అంజినేయ స్వామి, వినాయకుడు, వెంకటేశ్వ రుడు, శివలింగము, సుబ్రహ్మణ్యేశ్వ రస్వామి, నవగ్రహాలు, నాగులు, అంజిని దేవి గోపురం కలిశాల విగ్రహాలు,ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలు,గణపతి పూజ,యాగశాల ప్రవేశం, వేదఘోషం, నాదస్వర సమేతం, మహాసం కల్పం, స్వస్తీవచనం, మాతృకా నందిపూజ,రుత్విక్వరణం,అంకు రార్పణం,రక్షా బంధనం,పంచగ వ్యమేళనం,కలశ స్థాన ధాన్యాధివాసం,వ ంగళ హారతి నిర్వహించారు. 15 మంగళవారం వేదపారా యణం,గణపతి ప్రార్థన,పంచామృత అభిషేకం,గణపతి నవగ్రహ హోమం, అధివాసపరి యాయ హోమం, జలధివాసం,మంగళ హారతి నిర్వహిస్తారు. 16 బుధవారం విగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్ట, గణపతి పూజ. దేవతాకాల హోమం, యంత్ర ప్రతిష్ట,దేవత విగ్రహాప్రతిష్ట,నేత్రో న్మీలనం, బలిపద్రం, పూర్ణాహుతి, కుంభాభిషేకం,మంగళ హారతి అనంతరం తీర్థప్రసా దాలు భక్తులకు అందజేయడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తెలియజేశారు. సోమవారం అంజినేయస్వామి విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికలను గ్రామంలోని ప్రజలకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు.

విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న దృశ్యం.

మండల వ్యాప్తంగా ఈ పంటపై సూపర్ చెకింగ్

- మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

చీనీ చెట్లను పరిశీలిస్తున్న దృశ్యం

శింగనమల, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అన్ని సేవా కేంద్రాల పరిధిలోని రెవెన్యూ గ్రామాల్లో సోమవారం ఈ పంటపై సూపర్‌చెక్ చేసినట్లు వ్యవసాయ అధికారి ఎన్. అన్వేష్‌కుమార్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు వారి కార్యాలయం నుంచి మూడు ప్రత్యేక టీంలు ఇన్స్ పెక్షన్‌కు వచ్చినట్లు ఆయన తెలిపారు.

ఎంపీడిఓ సాల్మన్ ను కలసిన టిడిపి నాయకులు

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలానికి బదిలీ పై వచ్చిన ఎంపీడిఓ, సాల్మన్, హౌసింగ్ డిఇ,రామ్మూర్తి, పంచాయితీరాజ్ ఏఇ ని సోమవారం మర్యాద పూరకంగా టిడిపి నాయకులు పసుపుల హనుమంతురెడ్డి, పొడరాళ్ళ, ఓబులపతి, దండువారిపల్లి ఆదినారాయణ, మల్లికార్జు నరెడ్డి,జొన్న రామయ్య, పెద్దప్ప తదితిరులు పూలబొకేలు శాలవాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ప్రజలకు అనునిత్యం అందు బాటులో ఉంటూ వారి సమస్యలను పర్ఖిరం కోరకు ఎల్లవేళల అందుబాటులో ఉండి పరిష్కరిస్తామ న్నారు. సమస్యల పరిష్కరం కొరకు అన్ని రాజకీ యపార్టీల సహాయ సహకారాలు తీసుకుంటామన్నారు.

ఎంపీడిఓ ను కలసిన టిడిపి నాయకులు

ఆసుపత్రి సలహా మండలి సర్వసభ్య సమావేశం

ఆసుపత్రి కమిటి చైర్మన్ దాసరి సునీత

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రభుత్వం అందించే అన్ని సేవలు అందుబా టులో ఉండాలని ఆసుపత్రి కమిటి చైర్మన్ దాసరి సునీత అన్నారు. సోమవారం బుక్కరాయస ము ద్రం మండల పరిదిలోని కొర్ర పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆసుపత్రి సలహా మండలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కమిటి చైర్మన్ దాసరి సునీత, కమటి కన్వీనర్ వైద్యాదికారి ఇందిరా ప్రియదర్శిని,వినోద్‌కుమార్ కమిటి సభ్యులు విజ యభాస్కర్‌రెడ్డి, మహిళ సర్పంచు కామాక్షి,వైద్యసిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ప్రభుత్వ ఆసుపత్రి నందు నిర్వహించు కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో వైద్యసిబ్బంది మోహన్‌బాబు, సిహెచ్ఓ,పర్వీనా సీనియర్ అసిస్టెంట్ సునీత,ఫార్మసిస్టు మహ బూబ్,ల్యాబ్ టెక్నిషియన్ శ్రీనివాసులు ,రాఘవేం ద్రకుమార్, పార్మసిస్టు శేఖర్,ల్యాబ్‌టెక్నీ షియన్‌కరు ణాక ర్, కేశదయ్య, మంజులా, నిర్మలా,రాజేంద్రప్ర సాద్ తదితిరులు పాల్గొన్నారు.

మాట్లడుతున్న కమిటి చైర్మన్ సునీత

అక్రమ సంపాదన కోసం... కొందరు అయ్యవార్ల అడ్డదారులు...!

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

క్రమశిక్షణకు మారుపేరు అయిన అయ్యవార్లలో కొందరు అక్రమ సంపాదన కోసం తమ వృత్తిని గాలికి వదిలేసి అడ్డదారులు తొక్కుతున్నారు. గుట్టుగా రియల్ ఎస్టేట్, చిటీలు, వడ్డీ వ్యాపారం, బిల్డర్స్‌గా, భార్య, బందువుల పేర్లతో ప్రైవేట్ స్కూల్, గా ్యస్ ఏజెన్సీలు నడుపుతుండటం, షేరు మార్కెట్లలో షేర్లు కూడా పెడుతుండటం గమనార్హం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 16 వేల మంది అయ్యవార్లు ఉన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి చాలా గౌరవం వుంది. అలాంటి గౌరవాన్ని కొందరు అయ్యవార్లే తమ గౌరవాన్ని తగ్గించుకుంటున్నారు. జిల్లా కేంద్రంలో ఆర్ఎంహెచ్ఎస్‌లో బయాలజీ టీచర్‌గా పనిచేస్తున్న కాకర్ల దివాకర్ నాయకుడు చిటీలు, వడ్డీల పేరుతో రూ.12 కోట్ల వరకు చేసిన అప్పులు తీర్చకపోవడంతో కేసు నమోదు కావడంతో ప్రస్తుతం సబ్ జైల్‌లో ఉన్నారు. హావళిగి జెడ్పీహెచ్ఎస్‌లో గణితం టీచర్‌గా పనిచేస్తున్న కె.బద్రినాథ్ రూ.కోట్లాది రుపాయిలు అప్పులు చేసి

పరిశ్రమల దిశగా అనంతపురం పార్లమెంట్‌సభ్యులు అంబికా లక్ష్మినారాయణ

- కర్నూలులో టిజి.వెంకటేష్‌ని, టిజి.భారత్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతపురం ఎంపి

అనంతపురం,
అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురంపార్లమెంట్ సబ్యులు అంబికా లక్ష్మినారాయణ జిల్లా పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని భారీ పరిశ్రమల శాఖ మంత్రి టిజి. భరత్‌ని వారి స్వగృహంలో కలిసి అనంతపురం పారిశ్రామిక వాడగా తీర్చి దిద్దాలని ఈ సంద ర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. భారీ పారిశ్రామిక శాఖ మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ.. త్వరలో అనంతపురం జిల్లాలో ఆజాద్ బస్సులు తయారు చేసే పరిశ్రమ రాబోతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే మాజీ మంత్రి టిజి.వెంకటేష్‌ని కలసి పలు సమస్యలపై చర్చించారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్‌తో బేటి అయిన అనంతపురం ఎంపి లక్ష్మినారాయణ

ప్రముఖ పారిశ్రామికవేత్త టిజి వెంకటేష్‌ని కలిసిన ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయాల మిషన్ మోడ్‌లో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 7 ప్రభాతవార్త
జిల్లాలోని అన్ని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రుల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని అందుకోసం మిషన్ మోడ్‌లో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయాల కల్పనపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, యుపిహెచ్ సిలు, ఏరియా ఆసుపత్రుల్లో అన్ని మౌళిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్‌హెచ్‌ఎం అధికారులు కష్టపడి పనిచేయాలన్నారు. అన్ని ఆసుపత్రులు క్వాలిటీ సర్టిఫికెట్లు తీసుకునేలా చూడాలన్నారు. ఇంటర్న ల్‌రోడ్లు, సివిల్ వర్క్‌లు, తాగునీటి ఏర్పాట్లు, కుళాయి కనెక్షన్లు, మరుగుదొడ్ల సౌకర్యం, డర్టీ యుటిలిటీ ఎగ్జిట్, మస్కిటో మెష్, కర్టెన్స్ ఏర్పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టం, బయోమెడికల్ స్టోరేజ్ పాయింట్, పవర్‌సప్లై మీటర్ కనెక్షన్స్, సూచిక బోర్డుల ఏర్పాటు తదితర సదుపాయాల కల్పన చేపట్టాలన్నారు. రోజు వారి పర్యవేక్షన చేసి వివరాలు అప్‌డేట్ చేయాలని నివేదికలు పంపించాలన్నారు. ఆయా చోట్ల చేపట్టాల్సిన యాక్టివిటీల పట్ల అధికారులు పనిచేయాలని డిఎంహెచ్‌ఓ నిత్యం మానిటర్ చేయాలన్నారు. హెచ్‌డిఎస్ కమిటీ ఏర్పాటు చేయాలని, సిడి ఎస్ మీటింగ్ వచ్చే వారంలో నిర్వహించాలన్నారు. జిల్లాకు ట్రామా కేర్ ఏర్పాటు చేయడానికి ఎన్‌హెచ్‌ఎం కింద క్యా స్సర్‌కు కేర్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సివిల్‌సప్లై డిఎం, ఇన్‌చార్జ్ డిఆర్‌ఓ రమే ష్‌రెడ్డి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబి.దేవి, ఎన్‌హెచ్‌ఎం డిపిఎంఓ రవిశంకర్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యరావు, ఆర్‌అండ్‌బి ఎస్‌ఓ ఓబుల్‌రెడ్డి, వైద్యశాఖ క్వాలిటీ మేనేజర్ స్టీఫెన్, ఏపిఎంఎస్ ఐడిపి ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శౌరి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

హాజరైన అధికారులు

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యతగా పరిష్కరించండి

- జిల్లాఎస్పీ పి.జగదీష్

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతగా పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో సోమవారం పిజిఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా 99 పిటీషన్లు జిల్లా ఎస్పీ ప్రజల నుంచి స్వీకరించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుంచి ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ పిటీషనర్లతో ముఖాముకి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యా దులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్య భర్తల గొడవలు, రస్తా వివాదాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లాఎ స్పీతోపాటు మహిళా డిఎస్పీ ఎస్.మహ బూబ్‌బాషా కూడా ప్రజల నుంచి పిటీషన్లు స్వీకరించారు.

ప్రజల సమస్యలను వింటున్న ఎస్పీ పి.జగదీష్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ప్రజలు

తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

తనకల్లు, అక్టోబర్ 07 ప్రభాతవార్త:
మండల పరిధిలోని గద్దల బండ తాండా నుంచి కందుకూరు క్రాస్‌రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ సోమవారం కదిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు భూమిపూజ కార్యక్రమం ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ఈ రోడ్డు ఏయించలేక గత ప్రభుత్వం రోడ్లు వేయిస్తామని మాటల వరకే పరమితం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం మాట ఇస్తే తప్పకుండా పనులు చేస్తామని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రతి గ్రామానికి తారు రోడ్లు, సిమెంట్ రోడ్లు వేసి చూపిస్తామన్నారు. ఏ గ్రామంలోనైనా ప్రజలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి కార్యక్రమం విడతల వారీగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బీగం శంకర్ నాయుడు, సర్పంచ్ కాం తమ్మ, ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, మండల యువత అధ్యక్షుడు కావాడి ప్రవీణ్ కుమార్, ఉత్తన్న నాయక్, పీజీ మల్లి కార్జున, నాగభూషన, అశోక్ టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తారు రోడ్డు శంకుస్థాపనకు రిబ్బన్‌కట్‌చేస్తున్న ఎమ్మెల్యే

అరెకటికల అభ్యున్నతికి కృషి చేస్తాం - ఎంపి అంబికా లక్ష్మినారాయణ

గుత్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త
అరెకటికల అభ్యున్నతికి కృషి చేస్తామని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మి నారాయణ పేర్కొన్నారు. సోమవారం అరెకటికల ఆరాధ్యదైవం శ్రీసునామ జకినీమాత అమ్మవారి ఆలయంలో నూతన వసతి గదులు, డైనింగ్‌హాల్ నిర్మాణానికి ఎంపి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపితో పాటు టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, గుంతకల్లు టిడిపి మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా, టిడిపి గుత్తి మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, టిడిపి పట్టణాధ్యక్షులు ఎంకె చౌదరి, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాలు హాజరయ్యారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఆవరణలో వసతిగదులు, డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఎంపి ల్యాండ్ కింద ఆలయానికి 10 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సునామ జకినీమాత ఆలయ కమిటీ అధ్యక్షులు ఎంఏ లక్ష్మణరావు, ఆలయ ధర్మకర్త కె.సురేష్‌రావు, అరెకటికల రాష్ట్ర గౌరవా ధ్యక్షులు, గుత్తి ఆలయ వైస్‌ప్రె సిండెంట్ విష్ణువర్ధన్, అరెకటి కల రాష్ట్ర అధ్యక్షులు, గుత్తి అరెకటికల ఆలయ వైస్‌ప్రెసి డెంట్ ఎం.చంద్రశేఖర్, ఆలయ కార్యనిర్వాహక అధ్య క్షులు ఎంకె సాయినాథ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రావు, కోశాధి కారి సుధాకర్‌రావు, మహిళా అధ్యక్షురాలు సరస్వతిబాయి, అరెకటికల యువకులు భాగ్యరాజ్, అమర్, శ్రీనాథ్, కిషోర్, సుదర్శన్, అనిల్, మల్లేష్, అరెకటికల కమిటీ సభ్యులు టిడిపి నాయకులు చికెన్ శీన, జక్కలచెరువు ప్రతాప్, రైటర్ రామకృష్ణ, బిసి కాలనీ రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరెకటికల అభ్యున్నతికి కృషి చేస్తాం - ఎంపి అంబికా లక్ష్మినారాయణ

15 ఫైనాన్స్ నిధులలో ఎమ్మెల్యేలకు కమిషన్లా..?

- కార్యదర్శిలను మధ్య వర్తులుగా చేసుకోవడం సిగ్గు చేటు
- వైసీపీ పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు విమర్శ

అనంతపురం సిటీ, అక్టోబర్ 7 ప్రభాతవార్త
స్తానిక సంస్థలకు 15 ఫైనాన్స్ ద్వారా విడుదలైన నిధులలో కార్యదర్శిలను మీడియేటర్లుగా పెట్టుకుని సర్పంచుల నుంచి ఎమ్మెల్యేలు కమీషన్లు దండుకునే ప్రయత్నం సిగ్గు చేటని వైఎస్ఆర్‌సిపి పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్రం నుంచి వచ్చిన నిధులను గ్రామాల అభివృద్ధి కోసం పంచాయితీలు ఖర్చు చేస్తాయన్నారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు, పంచాయితీ కార్యదర్శిలను అడ్డుపెట్టుకుని సర్పంచులు తమను కలవాలని నిధుల వ్యయంలో కమీషన్లు చెల్లిస్తేనే బిల్లులు చెల్లించాలని ఆదేశాలు ఇస్తుండటం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్రంలో అత్యధిక పంచాయితీలలో రాష్ట్రప్రజలు వైసీపీకే పట్టం కట్టారన్నారు. పంచా యితీ సర్పంచులు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాల కల్పన, వీధి లైట్లు ఏర్పాటుతోపాటు మౌలిక వసతుల కల్పనకు ఇప్పటికే సొంత నిధులను ఖర్చు చేశారన్నారు. రాష్ట్రం నుంచి నిధులు ఇవ్వకపోగా కేంద్రం నుంచి విడు దైలన నిధులలో కూడా ఎమ్మెల్యేలు కమీషన్లు ఆశిస్తుండటం సిగ్గు చేటు అన్నారు. ప్రజల నుంచి ఎన్నిక కాబడిన స్థానిక సంస్థల ప్రజా ప్రతి నధులకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన ప్రోటోకాల్ హక్కులకు కూడా ఇటీ వల కాలంలో విఘాతం కల్పిస్తుండటంతో ప్రజా స్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. పంచాయితీ కార్యదర్శిలు కూడా ఎమ్మెల్యేల మెప్పు కోసం స్థానిక సంస్థల ప్రజా ప్రతనిధులను గౌరవించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికై నా ఎమ్మెల్యేలు పంచాయితీ నిధులలో అజమాయిషీని వీడనాడి సర ్పంచుల నిధులు స్వేచ్ఛగా ఖర్చు పెట్టుకునే దిశగా చూడాలని ఆయన సూచించారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ప్రోటో కాల్‌తోపాటు వారి అధికారంలోకి కూటమి నేతలు చొరబడితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

మాట్లాడుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

ఏడిసిసి బ్యాంకులో నూతన డిపాజిట్ పథకాన్ని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా సహకారం కేంద్ర బ్యాంకులో 444 రోజుల కాలపరిమితితో అధిక వడ్డీని అందించే నూతన డిపాజిట్ పథకాన్ని అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్, ఏడిసిసి బ్యాంకు పర్సనల్ ఇన్‌చార్జ్ శివనారాయణశర్మ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఇన్‌చార్జ్ సిఇఓ సురేఖరాణి మాట్లాడుతూ ఈ డిపాజిట్ పథకం ద్వారా సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 8.35 శాతం ఇతరులకు 7.85 శాతం వడ్డీని పొందవచ్చన్నారు. ఇతర వాణిజ్య బ్యాంకులతో పోలిస్తే అధిక వడ్డీని అందిస్తున్న కారణంగా ఈ అవకాశాన్ని డిపాజిట్ దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సహకార బ్యాంకుల పురోభివృద్ధిలో డిపాజిట్ దారులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఇందు కోసం మరింత డిపాజిట్లపై వడ్డీని అందించే పథకాలను డిపాజిట్ దారులకు అందుబాటులోకి తెస్తున్నా మని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అనంత పద్మనాభ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పథకాన్ని ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్

దసరా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 67 ప్రభాతవార్త
అనంతపురం అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దుగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ ముఖ్యఅతిథిగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సోమవారం శ్రీమహాచండిదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవినవరాత్రి ఉత్సవాలు అర్బన్‌బ్యాంకు పాలకవర్గం రెండవ సారి నిర్వహించడం చాలా శుభపరిణామమన్నారు. ఇందులో భాగంగా తనకు అమ్మవారి దర్శన భాగ్యం కలిగించినందుకు అనంతపురం అర్బన్‌బ్యాంకు పాలకవర్గం వారికి ధన్యవాదాలు తెలియచేశారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన అర్బన్ బ్యాంకు సేవలు అనంత నగర ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని బ్యాంకింగ్ రంగంలో అనంతలోనే అగ్రస్థానం సంపాదించుకోవాలని చైర్మన్ జెఎల్ మురళీధర్ నేతృత్వంలో బ్యాంకు అభివృద్ధి చాలా వేగంగా పుంజు కుందని ఆయన తెలియచేశారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన కూచి పూడి నృత్యం అందరిని ఆకట్టుకుంది. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్ర సాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్‌చైర్మన్ గోల్డ్ బాష, పాలకవర్గం సభ్యులు రోళ్ల భాస్కర్, మాగి శెట్టి చంద్రశేఖర్, కృష్ణకు మార్, బావిగడ్డి రమణయ్య, సుంకర రమేష్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే

స్పందన శూన్యం..పరిష్కారం నిష్ఫలం..!

యాడికి(తాడిపత్రి), అక్టోబరు 7, ప్రభాతవార్తః ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనగానే అక్కడికక్కడే చాలా వరకు తమ సమస్యలు పరిష్కారమై పోతాయనే ఆశతో మండల పరిధిలోని పల్లె ప్రాంతాల నుంచి ప్రతి సోమవారం బాధితులు వరుస కడుతుంటారు. అయితే ఆ ప్రజా సమస్యలను వినే ఓపిక..తీర్చే తీరిక లేని కొందరు అధికారుల తీరుతో స్పందన శూన్యంగా కనిపిస్తోంది. యాడికి మండలంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి మినహా ఏ ఒక్క అధికారి హాజరు కాకపోవడంతో పరిష్కారం నిష్ఫలమని బాధితులు చర్చించుకోవడం కనిపిం చింది. బాధితులు తెచ్చిన రెవెన్యూ సమస్యలను తహసీల్దార్ ఓపిగ్గా వింటూ పరిష్కారం వైపు ఆలోచిస్తుంటే ఇతర శాఖల అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. పం చాయతీ రాజ్ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యా నవన శాఖ, పోలీసు శాఖ, గృహనిర్మా ణశాఖ, పోలీసు శాఖ, పశువైద్య శాఖ, రవా ణాశాఖ, అటవీశాఖ ఇలా చెప్పుకుంటూ పోతే ప్రభుత్వ సేవలందించే పలు శాఖల అధికారులందరూ నూతన ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమ స్యల పరిష్కార వేదికకు హాజరవ్వాల్సి ఉంది. కానీ వీరందరిలో స్పందన లేక పోవడంతో పరిష్కార వేదిక కాస్తా పరిహాస వేదికగా మారుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా స్థాయి అధికారుల ందరూ విధిగా హాజరవుతుంటే మండల స్థాయిలో మాత్రం బాధితులు అధికా రుల అలసత్వానికి గురవుతున్నారు. జిల్లా స్థాయి ఉన్నాతాధికారులు ఈ ప్రజావేదికల నిర్వహణ తీరుపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని మండల వ్యాప్త ప్రజలు కోరుతున్నారు.

హాజరుకాని ఇతర శాఖల అధికారులు

ప్రజా సమస్యలు వింటున్న తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి

పట్టణాభివృద్ధికే పట్టం కట్టండి..!

ః రిజిష్ట్రేషన్ అధికారులు, స్థిరాస్తి వ్యాపారులకు జేసీ సూచన

తాడిపత్రి, అక్టోబరు 7, ప్రభాతవార్తః స్థిరాస్తి వ్యాపారస్తులు నిబంధనలు పాటిస్తూ పట్టణాభివృద్ధే పరమావధిగా వ్యాపారాలు నిర్వహించుకోవాలని, భూగర్భ మురుగునీటి వ్యవస్థను అందరూ పాటించాల్సిందేనని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విజయ దశమి లోగా స్థిరాస్తి వ్యాపారస్తులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, దస్తావేజు లేఖరులు పలు సూచనలు, సలహాలు అందిస్తే వాటిని పరిశీలించి పట్టాణాభివృద్ధికే పట్టం కట్టేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఎవరినీ ఇబ్బంది పెట్టాలనేది తమ ఉద్దేశం కాదని, భవిష్యత్తులో ప్రజల మౌలిక వసతుల కల్పనకు ఎలాంటి ఆటంకం కలగకూడదనేదే తమ ఉద్దేశమని ఆయన చెప్పారు. విజయ దశమి తర్వాత అందరికీ అమోదయోగ్యమయ్యేలా రిజిస్ట్రేషన్లకున్న అడ్డంకులను తొలగించి ముందుకు పోదామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో కమిషనర్ శివరామకృష్ణయ్య, తాడిపత్రి సబ్ రిజిస్ట్రార్ శివనారాయణ, పట్టణ ప్రణాళికా అధికారి మహబూబ్ బాషా, పలువురు స్థిరాస్తి వ్యాపారస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి

మాజీ మంత్రి భవనం వెంకట్రావు తీరు భేష్

- నీటి పారుదల నిపుణుడు లక్ష్మినారాయణ వెల్లడి

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో
సంస్కారం వ్యక్తి ఔనత్యాన్ని పెంచుతుంది, అధికార మధు-అహంకారం చరిత్ర హీనులను చేస్తుంది.. 1979 నాటి విద్యా మంత్రి భవనం వెంకట్రావుతో నా అనుభవం అని నీటి పారుదల నిపుణుడు లక్ష్మినారాయణ తెలియజేశారు. ఆయన మాటల్లో..నేను కమ్యునిస్టును, నా పరిభాషలో భవనం వెంకట్రామ్ ఒక బూర్జువా పార్టీ నేత. ఆయన 1982లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఏడు నెలలపాటు ముఖ్యమంత్రిగా ఉన్నఆరు. అనంతకు ముందు 1978 నుంచి ఆయన విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు. అప్పుడు నేను ఎస్‌వి.యూనివర్సిటీలో యం.ఏ విద్యార్థి (1978-80)గా ఉన్నారు. అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) ఆర్గనైజర్‌గా ఉండేవాడిని, యూనివర్సిటీ క్యాంపస్ విద్యార్థుల సమస్యలపై 1979లో కాలేజీ ప్రిన్సిపాల్, కార్యాలయం ఉన్న భవనం ముందు రిలే నిరాహార దీక్షల శిభిరం ఏర్పాటు చేసి ఆందోళన చేస్తున్నాం. విద్యాశాఖ మంత్రి భవనం వెంకట్రామ్ తిరుపతి పర్యటనకు వచ్చి, ఎస్‌వి.యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో బసచేశారు. బహుశా దినపత్రికల ద్వారా విద్యార్థుల ఆందోళన వారి దృష్టికి వెళ్లింది. తన పిఏను ప్రకాశం రోడ్డులో ట్రేడ్ సెంటర్ ప్రక్కనున్న భవనం మ ఊడో అంతస్తులో ఉన్న ఏఐఎస్ఎఫ్ ఆఫీసుకు ఉదయాన్నే పంపారు. ఆఫీసులో ఏడెనిమిది మంది ఉండేవారు. లక్ష్మినారాయణ ఎవరని అడిగారు. నేను అన్నాను. విద్యాశాఖ మంత్రి మిమ్మల్ని పిలుచుకురమన్నారని చెప్పారు. ఎందుకని అడిగితే, మీ సమస్యలను తెలుసుకోవడానికి అన్నారు. ఆశ్చర్యం వేసింది. అప్పటికి నేను ఇంకా బ్రష్ చేసి, ముఖం కూడా కడుక్కోలేదు. ఆ పని పూర్తి చేసుకొని బయల్దేరే వరకు మంత్రి పిఏ వేచి ఉండి, వెంట కారులో తీసుకెళ్లారు. నాతోపాటు ఇద్దరు ముగ్గురు ఉద్యమ సహచరులను కూడా వెంట తీసుకెళ్లాను. ఎస్‌వి.యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌పై అంతస్తులో బసచేసి మంత్రి దగ్గరికి వెళ్తుంటే సీనియర్ రాజకీయ నాయకులు,నాటి రాజ్య సభ సభ్యులు రాజగోపాల్‌నాయుడు, నారాచంద్రబాబునాయుడు ఎదురుపడ్డారు. చంద్రబాబునాయుడు అప్పుడు ఎమ్మెల్యే పెద్దలు రాజగోపాల్‌నాయుడుకి నన్ను చంద్రబాబునాయుడు పరిచయం చేశారు. అటుపై మంత్రిని కలిశాం. విద్యా మంత్రిగా ఉన్న భవనం వెంకట్రామ్ పలకరింపు, హావభ్యావాలు, హుందాతనం, ఒక పెపద్దమనిషజని కలిసిన భావన కలిగించాయి. మంత్రి అన్న దర్పంలేదు. మొదటి మాటే, మీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులునాయుడు తెలుసు, మీ సమస్యలేంటో చెప్పండని అడిగారు. సమస్యలు వన్ని తర్వాత విద్యార్థులకోర్కెలు సమంజసంగానే ఉన్నాయి. వాటిని పరిష్కరించమని అధికారులకు చెబుతాను, ఆదోళన విరమించుకోండని సూచించారు. ఆయన చెప్పిన తీరు, మాటలపై కాస్త నమ్మకం కలగింది. తిరిగొచ్చి, సహచరులతో సంప్రదించిన మీదట ఆందోళన విరమించాం, సమస్యల్లో ఎక్కువ భాగం యూనివర్సిటీ అధికారులు పరిష్కరించారు. అటు తర్వాత కొంత కాలానికి విద్యార్థుల సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించి, విద్యాశాఖ మంత్రి భవనం వెంకట్రామ్‌కి వినతిపత్రం అందజేయడానికి సచివాలయానికి ప్రతినిధి వర్గం వెళ్లాం. మధ్యలో వర్షం వచ్చి బాగా తడిసిపోయాం. ఇంటర్వ్యూ ఇచ్చిన సమయం దాటిపోతుందన్న హడావుడితో కట్ చీఫ్‌లతో ముఖాలు తుడుచుకుంటూ ఆయన కార్యాలయంలోకి ప్రవేశించాం. ఆయన మమ్మల్ని చూడగానే అరే వర్షంలో తడిచారా.. అటూ తన కుర్చీపై ఉన్న టర్కీ టవల్ ఇచ్చి, ముందు తలలు తుడుచుకోమన్నారు. తర్వాత వినతిపత్రం తీసుకుని, సమస్యలను విన్నారు. సానుకూలంగా స్పందించారు. భవనం వెంకట్రామ్ ఏఐఎస్ఎఫ్ అంటే గౌరవం ఉండేది. నాటి ఏఐఎస్ఎఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసులునాయుడు అంటే అభిమానం కనబరిచేవారు. బహుశా అది ఏఐఎస్ఎఫ్ సాగించిన ఉద్యమాల వల్ల కావచ్చు. మార్క్సిజం పట్ల అంకితభావం, సమాజాన్ని ఉన్నతమైన సమాజంగా మార్చాలనే తపన, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తెగించి పోరాడే తత్వం, నాయకులు -కార్యకర్తల నిజాయితీ, బహుశా ఆయన్ను ఆకట్టుకొని ఉండవచ్చన్న భావన నాకు కలిగింది. ఆయన పూర్తి పేరు భవనం వెకటరామిరెడ్డి అయినా ఆయన్ను భవనం వెంకట్రామ్ అనే సంబోదిం చేవారు. అలా పిలిపించుకోవడమే ఆయనకు ఇష్టమని చెప్పేవారు. ఆయన కులాంతర వివాహం చేసుకున్నారు. విద్యా మంత్రిగా విద్యా రంగం అభివృ ద్ధికి చెప్పుకోతగ్గ కృషిచేసిన దాఖలాలు నాకు కనిపించలేదు. ముఖ్యమంత్రిగా ఏడు నెలలు మాత్రమే ఉన్నారు. ఆ కొద్ది కాలంలో ముఖ్యమంత్రిగా ఆయన చేయగలిగిందేముంటుంది. కానీ, నేను కలసిన రెండు సందర్భాలలో ఆయన విద్యార్థుల సమస్యల పట్ల, విద్యార్థి నాయకులప ట్ల కనబర్చిన వైఖరి ఆయన పట్ల నాకు ఒకరకమైన సదాభిప్రాయాన్ని కలిగింది.. అంతే..!

అధికారం ఏ వ్యక్తికి శాశ్వతం కాదు. అధికారంలో ఉన్